జగనన్న శాశ్వత భూహక్కు పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మంగా అమలు చేస్తున్న జగనన్న శాశ్వత భూ రక్ష పథకం సంబంధిత రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు పిలుపునిచ్చారు. జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్షా పథకంలో భాగంగా రాముడు వలస రెవెన్యూ గ్రామ పరిధిలోని రైతులకు జగనన్న శాశ్వత భూ హక్కు పత్రాలను రైతులకు అందజేయ కార్యక్రమం తాసిల్దార్ డోల రాజేశ్వరరావు అధ్యక్షతన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సుమారు వంద సంవత్సరాలు తర్వాత నిర్వహించినటువంటి ఈ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకము ద్వారా విజయవంతం గా సర్వే పూర్తి చేయడం ఒక అద్భుతం కార్యమని, దీనివల్ల రైతులకు శాశ్వత మేలు చేకూరుతుందని తెలియజేశారు. ఇదివరకు ఎప్పుడూ కూడా పట్టాదారు పాసుబుక్కులో లేనటువంటి భూమి కొలతలపటం మరియు ఎటువంటి నకిలీలకు ఆస్కారం లేని బార్ కోడ్ లతో జగనన్న భూహక్కు పత్రాలు అనే పాసుబుక్కులను తయారుచేసి రైతులందరూ అందజేయడం జరుగుతుందని మరియు భూమిపై సర్వే కాబడ్డ ప్రతి పొలానికి జగనన్న సర్వే రాళ్లను ఏర్పాటు చేసి గ్రామాల్లో వివాదాలు లేని విధంగా ఈ సర్వే ప్రయోజనం చేకూర్చిందని పేర్కొన్నారు.

చిన్న శ్రీనుకు పెద్దపీట

ఎంపిగా బరిలో దింపే యోచన

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (. చిన్న శ్రీను) ను వైసీపీ అధిష్టానం విజయనగరం ఎంపిగా బరిలో కి దింపాలని భావిస్తోంది. జిల్లాలోని ఏడు నియోజక వర్గాలను ఏకతాటిపై నడిపించే సత్తావున్న నాయకునిగా చిన్న శ్రీనుకు అధిష్టానం దగ్గర వున్న గుర్తింపే ఈ నిర్ణయానికి కారణమని వైసీపీ వర్గాలంటున్నాయి. మంత్రి బొత్స సత్యనారాయణ మేనల్లునిగా జిల్లా వాసులు ఎరిగిన చిన్న శ్రీను తరువాత కాలంలో వ్యూహ కర్తగా, కార్య నిర్వాహకునిగా పేరుతెచ్చుకున్నారు. వైసిపి లో చేరాక పార్టీ వ్యవహారాల్లోనూ కీలకంగా వ్యవహరించారు.మెరకముడిదాం జెడ్పి టిసిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆయన ప్రస్తుతం జెడ్పి చైర్మన్ గా సేవలందిస్తున్నారు. మరో వైపు జిల్లా పార్టీ ని నడిపిస్తున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు తన దగ్గరకు సహాయం కోరి వచ్చిన వారికి పార్టీలకతీతంగా పనులు చేసిపెట్టే వైఖరి కూడా నాయ కునిగా చిన్న శ్రీను మరింత ఎదిగేందుకు దోహదపడింది. వాస్తవానికి ఈ సారి ఎన్నికలలో చిన్న శ్రీను ఎమ్మెల్యే గా బరిలోకి దిగుతారనే ప్రచారం ఎక్కువే సాగింది.ఎస్ కోట,బొబ్బిలి, ఎచ్చర్ల నియోజక వర్గాలలో ఏదో ఒక నియోజక వర్గం నుంచి ఆయన పోటీ చేస్తారనే చర్చ రాజకీయ వర్గాల్లో విన్పించింది.ఆయా నియోజక వర్గాల సామాజిక వర్గ సమీకరణాలు ,విజయావకాశాల అంచనాలతో ఆసక్తిగా చర్చో పచర్చలు సాగుతున్న సమయంలో అకస్మాత్తుగా చిన్న శ్రీను ను అధిష్టానం ఎంపిగా బరిలోకి దింపుతుందనే విషయం తెరపైకి వచ్చింది. వైసీపీ అధిష్టానం రాష్ట్రంలోని ఎంపి స్థానాల అభ్యర్థుల కసరత్తు చేస్తున్న నేపథ్యంలో మూడవ లిస్టులో నే విజయనగరం ఎంపి అభ్యర్థి పేరు ప్రక టిస్తారని భావిం చారు. అయితే చిన్న శ్రీను జెడ్పి చైర్మన్ గా వున్నందున ,ఆయనను ఎంపిగా బరిలోకి దింపితే జెడ్పి చైర్మన్‌గా ఎవరిని వుంచాలనే అంశం కూడా ముడిపడివుండడంతో వైసీపీ అధిష్టానం ఆచితుచి ముందుకెళుతోందంటున్నారు.ఏది ఏమైనా చిన్న శ్రీనులాంటి నాయకుడు ఏ పదవిలో వున్నా దానికి వన్నెతెస్తారని,ఆయన అభిమానులు,వైసీపీ కార్యకర్తలంటున్నమాట వాస్తవం.వైసీపీ అధినాయకుని తుది నిర్ణయం కోసం వైసీపీ నాయకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

ప్రాచీన సంస్కృతిని మరిచిపోకూడదనే ముగ్గుల పోటీలు

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపకృష్ణ

విశాలాంధ్ర-జామి: మనదేశం అనేక సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయమని, అటువంటి మనసంస్కృతిని ఎన్నటికీ మనం మరిచిపోకూడదనే ఉద్దేశ్యంతో ముత్యాలముగ్గుల పోటీలను ఏర్పాటు చేసామని తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యదర్శి గొంపకృష్ణ అన్నారు. శనివారం మండలకేంద్రమైన జామిలో మండలస్థాయి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈపోటీలను తిలకించిన ఆయన అనంతరం విజేతలను అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన 5గురు ఆదివారం ఎస్‌కోటలో జరగబోయే నియోజకవర్గస్థాయి ముత్యాలముగ్గుల పోటీలలో పాల్గొనడం జరుగుతుందన్నారు. అనంతరం మండల స్థాయి విజేతలకు, నియోజకవర్గ స్థాయి విజేతలకు ఎస్‌కోటలోనే నగదు బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈముగ్గుల పోటీలకు మండల స్థాయిలో కోఆర్డినేటర్‌గా వ్యవహరించి జామి మాజీ సర్పంచ్ ఇప్పాక వెంకట త్రివేణి మాట్లాడుతూ మొత్తం 34మంది మహిళలు ఈముగ్గుల పోటీలలో పాల్గొన్నారని, వారిలో ఐదుగురు మహిళలను విజేతలుగా ప్రకటించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు లగుడు రవికుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డి పైడిబాబు, రామకృష్ణ, నాయుడు బాబు,సన్యాసినాయుడు, పెద్దా తదితరులు పాల్గొన్నారు.

కె ఆర్ పేట మాజీ సర్పంచ్ మృతి

ఇకృష్ణ (ఫైల్ ఫోటో)

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని కృష్ణారాయుడుపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఇసరపు కృష్ణ(55) శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఈయనకు అనారోగ్య కారణాలతో ఆరోగ్యం క్షీణించడంతో శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు ఈయనకు భార్య లక్ష్మి కుమారుడు తేజ ఉన్నారు. మృతుడి భౌతికాయాన్ని డిసీసీబి చైర్మన్ వి.వి.చిన రామనాయుడు, ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, చిన గుడిపాల సర్పంచ్ బొజంకి రామనాయుడు,మండల టిడిపి ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ,మండల జెసిఎస్ కన్వీనర్ బొజంకి శ్రీనివాసరావు, పలువురు నాయకులు సందర్శించి వారి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అగ్రహారం ఆశ్రమంలో 'అఘోరా'ల సందర్శన

విశాలాంధ్ర-జామి: మండలంలోని రామభద్రపుర అగ్రహారంలో ఉన్న శ్రీఉమావీరేశ్వరస్వామి ఆశ్రమానికి కాశీనుంచి పలువురు అఘోరాలు వచ్చారు. రెండు రోజుల పాటు దాదాపు 10మంది అఘోరాలు ఆశ్రమంలో ఆశ్రమాధిపతి సాయినాన్న ఆద్వర్యంలో పూజలు నిర్వహించారు. అలాగే స్థానికంగా భక్తులకు దర్శనమిచ్చారు. పలువురు స్థానికులు తమ భూత, వర్తమాన భవిష్యత్‌లను అఘోరా స్వాముల నుంచి తెలుసుకున్నారు. వారిలో కొందరు దిగంబరంగా ఉండడం విశేషం. ఆశ్రమానికి కాశీ దిగంబర స్వాములు వచ్చారనే వార్త పలు గ్రామాలకు వ్యాపించడంతో అనేకమది వారి దర్శనానికి క్యూ కట్టారు. పలువురు భక్తులను కలిసిన స్వాములు వారికి ఉన్న దోషాలను, నివృత్తి విదానాన్ని తెలియజేసారు.

రామభద్రపురం ఎస్సైగా జ్ఞాన ప్రసాద్

విశాలాంధ్ర-రామభద్రపురం : రామభద్రపురం నూతన ఎస్సైగా జ్ఞాన ప్రసాద్ శని వారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తానని అన్నారు. శాంతి భద్రతలు కాపాడుతానని అన్నారు. అలాగే 14 నెలలు గాఇక్కడ ఎస్సై గా పనిచేసిన బి సురేందర్ నాయుడుకు గంట్యాడ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయింది.

ఎల్ కోట ఎస్సై ఆర్ గోపాల్ రావు

విశాలాంధ్ర- లక్కవర పుకోట: లక్కవరపుకోట పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా ఆర్ గోపాల్ రావు శనివారం బాధ్యతలు స్వీక రించిన సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల విజయనగరం వన్‌టౌన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై లెక్కవరపుకోట పోలీస్ స్టేషన్కు బదిలీ అయిందని మండలంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సహాయ సహకారాలతో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకునే విధంగా పనిచేస్తానని తెలిపారు. అలాగే సంక్రాంతి పర్వదినాన పొట్టేలు పందాలు గానీ, కోడిపందాలు గానీ, అసాంఘిక కార్యకలాపాలు ఎవరు నిర్వ హించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల ఎస్ఐ రామ గణేష్

విశాలాంధ్ర -నెల్లి మర్ల: నెల్లిమర్ల ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి రామ గణేష్ ని శనివారం నెల్లిమర్ల ప్రెస్ క్లబ్ సత్కరించింది. ప్రధాన కార్యదర్శి పతివాడ రాజారావు ఆధ్వర్యంలో ఎస్ఐకి దుశ్శాలువ కప్పి సత్కరించారు. సత్కరించిన వారిలో కార్యదర్శి పక్కి సురేష్, సభ్యులు ఆల్తి శ్రీనివాసరావు, కలిశెట్టి బాబూరావు, కొండల సీతారాము, కల్యాణం సత్యనారాయణ, రేగువలస భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకి కృషి చేస్తానన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడమే లక్ష్యం

ఎమ్మెల్యే సంబంగి

విశాలాంధ్ర-రామభద్రపురం: ఇల్లు లేని నిరు పేదలకు ప్రభుత్వము ఇల్లు మంజూరు చేయడమే లక్ష్యమని బొబ్బిలి ఎమ్మెల్యే సంపంగి వెంకట చినప్పలనాయుడు అన్నారు. శనివారము మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన ఇల్లు పట్టాలను మండల అధ్యక్షులు లక్ష్మణరావుతో కలిసి లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలు అందించడమే మన ముఖ్యమంత్రి జేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సీతంపేటలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట మండలం, సీతంపేట గ్రామంలో సంక్రాంతి పండుగ సంధర్భంగా గ్రామ యువత ఆద్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి శనివారం ప్రారంభించారు. అనంతరం పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు, యువతకి 50 టీ-షర్టులను మాజీ ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, ఎస్.కోట టౌన్ పార్టీ అధ్యక్షులు మల్లేశ్వరరావు, ననివాడ కాళిదాసు, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఛక్కా కిరణ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి కాపుగంటి వాసు, వార్డ్ మెంబర్ పెదగాడ రాజు, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గొర్రిపాటు రోహిణీ కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, జనసైనికులు పాల్గొన్నారు.

బుధ రాయవలస ఎస్సైగా లోకేశ్వరరావు బాధ్యతలు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో బుధరాయవలస స్టేషన్ ఎస్ఐగా బి లోకేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఈయన శ్రీకాకుళం జిల్లా సంతకవిటి ఎస్సైగా పనిచేసిన బదిలీపై రావడం జరిగింది. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ నవీన్ పడాల్ విజయనగరం సిసిఎస్ క్రైమ్ కి బదిలీ పై వెళ్లారు.

సత్య కళాశాల విద్యార్థి పల్లవికి వెయిట్ లిఫ్టింగ్ లో రజిత, కాంస్య పతకాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక తోట పాలెంలో గల సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువు తున్న విద్యార్థి ఎస్. పల్లవి ఐ డబ్ల్యూ ఎల్ ఎఫ్ జాతీయ సీనియర్ మరియు జూనియర్ విభాగాలలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొని 64కేజీల విభాగంలో ఒక రజిత పతకం, కాంస్య పతకం సాధించింది. ఈ పోటీలు డిసెంబర్ 28, 2023 నుంచి జనవరి 7వ తారీఖు 2024 వరకు రాజీవ్ గాంధీ యూనివర్సిటీ, రోనో హిల్స్, దాయ్ముఖ్, అరుణాచల్ ప్రదేశ్ లో జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు , కళాశాల ఎన్ సి సి ఆఫీసర్ కెప్టెన్ ఎం సత్య వేణి వెయిట్ లిఫ్టింగ్ కోచ్ చల్లా రాము, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలియజేశారు. మరియు విజేతలకు నగదు బహుమతిని కూడా అందజేశారు.

సుఖ:సంతోషాలు వెల్లివిరియాలి

విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర-విజయనగరం : సంక్రాంతి పండుగ శుభ వేళ రాష్ట్రంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు ఆయన సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి లోగిళ్ళు భోగ భాగ్యాలు, అష్ట ఐశ్వాలతో నిండి, ప్రతీ ఒక్కరూ సంతోషంగా ఉండాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సమర్థవంతమైన పరిపాలన వల్ల ప్రజలంతా ఎంతో ఆనందంగా ఉన్నారని అన్నారు. సంక్రాంతి రైతుల పండుగ అని, పంటలు బాగా పండి రాష్ట్రం సుభిక్షంగా ఉందని, రైతాంగం కూడా ఎంతో సంతోషంగా ఉందని బొత్స పేర్కొన్నారు.

ప్రతీ ఇంటా ఆనందోత్సవాలతో సంక్రాంతి : కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం : ఈ సంక్రాంతి పుణ్య కాలం ప్రతి ఇంటా సంతో షాన్ని నింపాలని కలెక్టర్ నాగలక్ష్మి ఆకాంక్షించారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణం అంటారునీ, ఈ పుణ్యదినాన్నే సంక్రాంతిగా తెలుగువారు జరుపుకుం టారనీ పేర్కొన్నారు. పంట చేతి కొచ్చే సమయంలో, ఆనందోత్సవాల నడుమ మూడు రోజులు ఘనంగా జరుపుకునే ఈ పండగ ప్రజలందరికీ మధుర స్మృతులను మిగల్చాలని కోరారు. జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ సక్రమంగా అందుతున్నాయని, రైతులకు వెంట వెంటనే ధాన్యం డబ్బులు పడుతున్నాయని, జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు.

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల భోగి సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రజలకు, రైతులకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, అధికారులకు భోగి సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి తెలిపారు. భోగభాగ్యాలతో ప్రతి ఒక్కరు వర్ధిల్లాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబం ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ట్రాఫిక్ సిఐగా రంగనాధం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ ట్రాఫిక్ సిఐగా పైడి రంగనాథం బాధ్యతలు చేపట్టారు. 2002 ఎస్ఐ బ్యాచ్ కు చెందిన రంగనాథం గతంలో ఉమ్మడి జిల్లాలో ఎస్ఐగా నీలకంఠాపురం, గజపతినగరంతోపాటు పలు పోలీసు స్టేషనుల్లో సమర్థవంతంగా పనిచేసి, ప్రజలు, అధికారుల నుండి మంచి గుర్తింపు పొందారు. సిఐగా ఉద్యోగోన్నతి పొందిన తరువాత అనకాపల్లి జిల్లాల్లో సీసీఎస్, సబ్బవరం పోలీసు స్టేషనులో పని చేసి, సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందారు. సిఐగా బాధ్యతలు చేపట్టిన రంగనాధంను ట్రాఫిక్ డీఎస్పీ డి.విశ్వనాథ్, ఎస్ఐలు, సిబ్బంది అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

మన్యంలోని వీక్షిత్ భారత్‌లో పాల్గొన్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు ఘన స్వాగతం

మన్యం జిల్లాలోని పలు మండలాల్లో పర్యటన

విశాలాంధ్ర-పార్వతీపురం: కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ మన్యం జిల్లాలోని సాలూరు నియోజకవర్గంలోని సాలూరు, పాచిపెంట మండలాల్లో శనివారం ఆమె పర్యటించారు. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వీక్షిత్ భారత్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. జిల్లాకు విచ్చేసిన ఆమెకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖమంత్రి పి. రాజన్నదొర, జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, జిల్లా అదనపు ఎస్పీ డాక్టరు దిలీప్ కిరణ్, జాయింట్ కలెక్టర్ గోవిందరావు, ఆర్డీఓ హేమలతలు ఆమెకు బోకేలు అందజేసి స్వాగతం పలికారు. వారితోపాటు పలువురు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, జిల్లా బీజేపీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు తదితర బీజేపీ నేతలు ఆమెకు కలసి పుష్పగుచ్ఛేములు అందజేసారు.

గ్రామాల్లో టిడిపిలో భారీగా చేరికలు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్/ పార్వతీపురం: మండలంలో గల అడ్డాపుశిల పంచాయతీ కోటవానివలస మరియు గదవవలస గ్రామ ప్రజలు వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు పార్వతీపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బోనెల విజయచంద్ర ఆధ్వర్యంలో పార్టీ ఆఫీసులో సుమారు 20 కుటుంబాలు పార్టీలో చేరాయి గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి ఈ కష్టకాలములో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పనిచేయడం అవసరమని ఇంచార్జ్ విజయ్ చంద్ర నాయకత్వాన్ని బలపరుస్తూ పార్టీలో చేరమని అన్నారు ఈ కార్యక్రమంలో

విజయ్ చంద్ర తో పాటు గొట్టాపు వెంకటనాయుడు బార్నాలసీతారాం పాల సత్యనారాయణ బోనుదేవి చంద్రమౌళి గౌరజానచంద్రమౌళి అక్కేనశివకుమార్ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

33 అంకెలో అంగన్వాడీలు

చర్చల్లో బెదిరింపులకు, దౌర్జన్యాలకు పాల్పడడం అమానుషం

యూనియన్ జిల్లా కార్యదర్శి గంట జ్యోతి



విశాలాంధ్ర-బెలగాం : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేపడుతున్న నిరవధిక సమ్మె శనివారానికి 33వ రోజు కొనసాగుతున్న నేపథ్యంలో పార్వతీ పురం మన్యం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు 33 అంకెల్లో కూర్చొని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి గంట జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజాప్రతినిధులు సామాజిక వర్గాలలో, కార్మికులలో మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామన్న ప్రచారం ఒట్టి బూటకపు ప్రచారమని, ఆచరణలో శూన్యమని విమర్శించారు. మహిళా సాధికారత ప్రభుత్వమేనని అనుకుంటే అంగన్వాడీలు కూడా మహిళలేనని గమనించాలని గుర్తు చేశారు. కుటుంబాల సైతం తృణప్రాయంగా పెట్టి పోరాడుతున్న అంగన్వాడీల పట్ల ప్రభుత్వాలు మొండిగా వ్యవహరించడం సరైందికాదని, అంగన్వాడి మహిళ అంటే ఒక వ్యక్తి మాత్రమే కాదని పెద్ద సమ్మోహమన్నారు. సమ్మె ప్రారంభం నుండి ఇప్పటి వరకు అనేక దఫాలుగా ప్రభుత్వ అధికారులు చర్చలు చేపడుతున్నా ఏ ఒక్క సమస్య పరిష్కారమయ్యే దిశగా లేదని, చర్చలకు ఆహ్వానించి బెదిరింపులకు, దౌర్జన్యాలకు పాల్పడడం అమానుషమని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంగన్వాడీల పట్ల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కర్కషంగా వ్యవహరిస్తుందని, మన ఐక్యతను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అధికారులు చర్చలతో కాలయాపన చేయకుండా సమ్మె డిమాండ్లు పరిష్కారానికి నిర్దిష్ట హామీని అందించాలని, లేకుంటే భవిష్యత్తులో ఆందోళన ఉధృతం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గౌరీమణి, ధర్మవతి, రాజేశ్వరి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా పోటీకీ అధిష్టాన అదేశాలకై ఎదురుచూస్తున్నా

టిడ్కో క్యాలెండర్ల ఆవిష్కరణలో రాష్ట్ర టిడ్కోచైర్మన్ జమ్మాన

విశాలాంధ్ర-పార్వతీపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్వతీపురం ఎమ్మెల్యేగా పోటీచేసేందుకు అధిష్టాన ఆదేశాలకోసం ఎదురుచూస్తున్నట్లు రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ తెలిపారు.శనివారం పార్వతీపురంలోని తనస్వగృహంలో 2024 టిడ్కో క్యాలెండర్ల ఆవిష్కరణను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.2012నుండి ఉద్యోగం నుండివచ్చాక పార్టీకోసం కష్టపడటం, 2019ఎన్నికల సమయంలో తనకు వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి తనకు అప్పగించిన బాధ్యతలను కూడా గత నాలుగేళ్లుగా సక్రమంగా నెరవేర్చేందుకు నిరంతరం కష్టపడి పనిచేసి దేశంలోనే మనటిడ్కోకు మంచిపేరు తెచ్చినట్లు తెలిపారు.ఇంతవరకు రాష్ట్రంలో 35 పట్టణాల్లో ఒక్కరూపాయికే 90 వేలటిడ్కో గృహాలను అందజేయడం జరిగిందన్నారు. విజయనగరం జిల్లాలో 2116టిడ్కో ఇళ్ళను,పార్వతీపురం జిల్లాలో 800 టిడ్కో గృహాలను త్వరలోనే లబ్ధిదారులకు అందించడానికి తగుచర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.పార్వతీపురంలో టిడ్కోనుండి 30 లక్షలలీటర్ల త్రాగునీరును పురపాలక సంఘంకు అదనంగా అందజేస్తున్నామని చెప్పారు. ఈనెల 19న విజయవాడలోని ప్రధానకూడలిలో 3వందల కోట్ల రూపాయలతో నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బారీవిగ్రహంను ప్రారంభ కార్యక్రమానికి నియోజక వర్గంనుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి అంబేద్కర్ ఆశయ సాధనకు, ఆయన సంస్కరణలఅమలకు కృషిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజాపు వెంకటనాయుడు, అప్పలనాయుడు,శ్రీనివాసరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పిఎం జన్‌మాన్ లో పివిటిజిల శతశాతం నమోదు లక్ష్యంగా అడుగులు

కలెక్టర్ నిశాంత్ కుమార్



విశాలాంధ్ర-పాచిపెంట: పిఎం జన్ మాన్ లో పివిటిజి ల శత శాతం నమోదు లక్ష్యంగా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. పిఎం జన్ మాన్ ప్రధాన మంత్రి జన్ జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్) కార్యక్రమం పాచిపెంట మండలం పనుకువలస గ్రామంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పివిటిజిలు అభివృద్ధికి దూరంగా ఉన్నారని కేంద్ర ప్రభుత్వం పిఎం జన్ మాన్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. మిషన్ మోడ్ లో మహా అభియాన్ కార్యక్రమం చేపడుతూ ప్రతి పివిటిజికి ప్రతి పథకం అందాలని నిర్ణయించిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఉజ్వల యోజన పథకం క్రింద నమోదు కావాలని తద్వారా ఉచితంగా గ్యాస్ కనెక్షన్ లభిస్తుందని అన్నారు. ఏడాదికి 12 సిలిండర్లు 30 శాతం రాయితీ మీద లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. దేశంలో 8 కోట్లు మంది ప్రయోజనం పొందారని ఆయన చెప్పారు. జిల్లాలో గత కొద్ది రోజులలో 10 వేల మందికి మంజూరు చేసామని, 80 వేల మందికి ఇవ్వాలని లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన వలన ప్రమాద బీమా లభిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పిఎం కిసాన్ కోసం నమోదు చేసుకోవాలని సూచించారు. ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకం, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజనబీ దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ బీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ)బీ పిఎం ఉజ్వల యోజన బీ పిఎం విశ్వకర్మబీ పిఎం కిసాన్ సమాన్ బీ కిసాన్ క్రెడిట్ కార్డ్ పిఎం పోషన్ అభియాన్‌బీ హర్ ఘర్ జల్ - జల్ జీవన్ మిషన్‌బీ జన్ ధన్ యోజనబీ అటల్ పెన్షన్ యోజనబీ పిఎం ప్రణామ్‌బీ నానో ఎరువులు, సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్ వంటి గిరిజన ప్రాంతాలకు సంబంధించిన నిర్దిష్ట పథకాలుబీ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ తదితర అంశాలను అమలు చేస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి జన్ జాతి ఆదివాసి గ్రామంలో అవగాహన సదస్సులు పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆయన అన్నారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత, మాజీ జెడ్పీటీసీ మంచాల పారమ్మ మాట్లాడుతూ గిరిజనులకు ఐటిడిఏ ద్వారా గతంలో వలే రాయితీలు అందించాలని, గిరిజన సాంప్రదాయం కనుమరుగు కాకుండా కొనసాగించాలని అన్నారు.పంచాయతీ సర్పంచ్ సిహెచ్ సీతారాం కృష్ణ మాట్లాడుతూ 160 పోడు పట్టాలు అందించడం పట్ల అభినందించారు. స్మశాన వాటికలకు రహదారులు ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారికి అనుసంధాన రహదారులు ఏర్పాటు చేయాలని కోరారు. గడబలను బోడో గదబలుగా గుర్తించాలని, జీడి పిక్కల పరిశ్రమను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. పారామ్మ కొండకు ఇతర ప్రాంతాల నుండి యాత్రికులు వస్తున్నారని, సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వైద్య ఆరోగ్య శాఖ, పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, గిరిజన సహకార సంస్థ, విడివికేలు, ఆధార్ వివిధ శాఖలు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ పిఎం జన్ మాన్, పిఎంఏవై, 4జి మొబైల్, అభిలాష (గ్రంధాలయాలు), జల జీవన్ మిషన్, శిశు మరణాలు నియంత్రణ, ఇన్నోవేటివ్ హబ్ తదితర అంశాలపై చాయా చిత్ర ప్రదర్శన ఏర్పాట చేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, ఎంపిపి బద్నాన ప్రమీల, వైస్ ఎంపిపి ఎం నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి కె శ్రీనివాస రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్ శివ ప్రసాద్, గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ వి మహేంద్ర కుమార్, టిపిఎంయు ఏపిడి వై సత్యం నాయుడు, ఐటిడిఎ ఎపిఓ ఎం మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.



జాబ్ మేళా లో 21మంది ఎంపిక



విశాలాంధ్ర -పార్వతీపురం టౌన్: స్థానిక రాయగడ రోడ్‌లోని జ్యోతి ఐటిఐ ప్రాంగణంలో శనివారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో 56 మంది హాజరు అయ్యారు. ఈ జాబ్ మేళా హైదరాబాదులోని డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జాబ్ మేళాకు ఐటిఐ ఫిట్టర్, ఎలక్ట్రీషన్ పూర్తి చేసిన వారు 21 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారికి హైదరాబాదులోని రెడ్డీస్ ల్యాబ్ యాజమాన్యం నియామక పత్రాలు అందజేసింది. ఈ కార్యక్రమంలో ఐటిఐ కరస్పాండెంట్ కే మురళి పాల్గొన్నారు.

పలుపత్ర ద్రావణంతో మామిడి పంటలో సస్యరక్షణ సేద్యం

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలం, గరుగుబిల్లి గ్రామ రైతు ఆవాల సన్యాసప్పల నాయుడు తన 15 ఎకరాల అంటు మామిడి తోటకు పూతలో వచ్చే పురుగు నివారణకు గాను వేప, గానుగ, జిల్లేడు,ఉమ్మెత్త, సీతాఫలం మరియు విషముష్టి ఆకులు ఒక్కొక్క రకము 20 కేజీలు చొప్పున 600 లేటర్లు నీటిలో వేసి ఊర పెట్టారు దీనిలో 8 కేజీలు పచ్చిమిర్చి పేస్టు, 4 వెల్లుల్లి పేస్టు మరియు 4 కేజీలు పొగాకు రద్దును తే 13-1-2024 ధీ వరకు ఊరబెట్టి ఉదయము మరియు సాయంత్రము పలు పత్ర ద్రావణము సవ్య దిశలో తిప్పగా తే 13 - 1- 2024 ధీ తయారైనది. ఈ పలుపత్ర ద్రావణము 6 లీటర్లను 100 లీటర్లు చొప్పున నీటిలో కలిపి మామిడి తోటలకు పిచికారి చేయడం జరిగింది. ఈ పలుపత్ర ద్రావణము పిచికారి వలన మామిడి పూతకు వచ్చే పురుగును సమర్థవంతముగా నివారించవచ్చునని అన్ని రకాల పంటలకు ఈ ద్రావణమును వినియోగించి సమర్థవంతంగా పండించవచ్చునని గరుగుబిల్లి యూనిట్ ఇంచార్జ్ బూరాడ శ్రీనివాసరావు తెలియచేశారు. రైతులు ప్రకృతి వ్యవసాయ సేద్యము చేయుటకు గాను ఈ నెంబరుకు (9492940172 బూరాడ శ్రీనివాసరావు) సంప్రదించవచ్చునని తెలియజేశారు.

నేటి విద్యార్థులు వివేకానంద గురించి తెలుసుకోవాలి..

ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ

విశాలాంధ్ర-చీపురుపల్లి : జి.వి.ఆర్ కాలేజ్ గ్రౌండ్ ఆవరణలో ఆశయ యూత్ అసోషియేషన్ జాతీయ యువజన వారోత్సవాలు భాగంగా ఈరోజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లిఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ పాల్గొన్ని మాట్లాడుతూ ప్రపంచలో వున్న యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని, అయన వ్రాసిన పుస్తకాలు చదివితే అర్థం అవుతుందని నేటి విద్యార్థులు తలిదండ్రుల భావాలు అర్థం చేసుకు నేందుకు ప్రయత్నం చేయాలని, గొప్ప మేధావులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం వివేకానంద సందేశం పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసారు.

రాఘువ మాస్టారు ఆధ్వర్యంలో చీరలు పంపిణి

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మునిసిపల్ 20 వార్డు క్రాలేటి వారి వీధిలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, సంఘ సేవకులు కేతిరెడ్డి రాఘవ కుమార్ మాస్టారు పట్టణంలోని హరిజన వీధి, జగన్నాధపురం దేవర వీధికి చెందిన నిరు పేద ప్రజలకి తన స్వంత నిధులతో 60మందికి చీరలను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం పండగ సందర్భంగా తల్లిదండ్రులు జ్ఞాపకార్థంగా చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. నిరుపేదలకు చీరలు పంపిణీ చేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు రాజు, కుమార్, కార్తీక్, శోభన్ బాబు పాల్గొన్నారు.

పల్లె పిలుస్తుంది రా!

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మండలంలో గల పలు పంచాయతీ పల్లె ప్రజలకు అవగాహన కల్పించే విధంగా పల్లె పిలుస్తుంది రా అనే పాంప్లెట్ ను పార్టీ ఆఫీసులోరిలీజ్ చేసిన మాజీ శాసన మండల సభ్యులు ద్వారపురెడ్డి జగదీష్ వివరాల్లోకెళితే వృత్తిరీత్యా ఎక్కడెక్కడో ఉంటూ సంక్రాంతి పండక్కి పల్లెకు చేరుకున్న ప్రతి ఒక్కరికి మన రాష్ట్రం మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే కష్ట కాలంలో ఈ రాష్ట్రానికి మళ్లీ ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు అవసరమని అలాగే మీ ఓట్లు ఉన్నాయో లేవో చూసుకోవడం రాబోయే ఎన్నికల్లో మీ ఓటు హక్కు వినియోగించుకోవాలని చెప్పటం లాంటి ఎన్నో విషయాలు పల్లె ప్రజలతో మాట్లాడాలని గ్రామస్థాయి నాయకులకు కార్యకర్తలకు ద్వారపురెడ్డి జగదీష్ కోరారు ఈ కార్యక్రమంలో కోలా వెంకట్రావు గుంట్రెడ్డి రవికుమార్ జాగాన రవికుమార్ బంకపల్లి అశోక్ బంకపల్లి రవి హనుమంతు శంకర్రావు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంస్కృత పాఠశాలలో జ్ఞానసరస్వతి విగ్రహం ఆవిష్కరణ

విశాలాంధ్ర-పార్వతీపురం: స్థానిక జిల్లా పరిషత్ సంస్కృతోన్నత పాఠశాలలో జ్ఞాన సరస్వతి దేవి విగ్రహాన్ని శనివారంనాడు గొట్టాపు కమలమ్మ, కుటుంబ సభ్యులు ఆవిష్కరించారు . ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్జ హేమ సుందరరావునాయుడు మాట్లాడుతూ పాఠశాలకు జ్ఞాన సరస్వతి విగ్రహాన్ని అందించిన కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిభా దేవి మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బ్రహ్మశ్రీ వేమకోటి నరహరిశాస్త్రి , పార్వతీపురం జిల్లారెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు మంచిపల్లి శ్రీరాములు మాస్టారు ,పట్టణ ప్రముఖ వైద్యులు డా. ద్వారపురెడ్డి రామ్మోహన్ రావు, ప్రముఖ సామాజిక విశ్లేషకులు కోడిగుడ్ల రవి, ముంబయి కి చెందిన హైకోర్టు న్యాయవాది గొట్టాపు ప్రవీణ్, రిలయన్స్ ఎం.డి. గొట్టాపు ప్రశాంత్, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి షేక్ గౌస్య తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి అనుసంధానకర్తగా సంస్కృత పండితులు తిరుమలా చార్యులు వ్యవహరించగా ,భౌతిక శాస్త్ర సహాయకులు ఉత్తరావిల్లి గోవింద్ వ్యాఖ్యానించారు. ఉపాధ్యాయులు గొర్జ కోటేశ్వరరావు చొక్కాపు శ్రీనివాసరావులు వందన సమర్పణ గావించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టిన అంగన్వాడీలు..

విశాలాంధ్ర-శృంగవరపుకోట: అంగన్వాడీల సమ్మె 33వ రోజుకు చేరుకుంది. అందులో భాగంగా యూనియన్ రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని అంగన్వాడీలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు యూనియన్ జిల్లా కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణ అంగన్వాడీలు ఏమాత్రం లక్ష మంది మాత్రమే ఉన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్నది జనాభా 5కోట్లు ఉన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాకుండా పోతుందా అనే ధీమాగా మాట్లాడారని ధ్వజమెత్తారు. అసలు అంగన్వాడీలు చేస్తున్న పోరాటానికి కోట్లాదిమంది సంఘీభావంగా వెనక ఉన్నారనడానికి ఈ సంతకాల సేకరణ పెద్ద ఉదాహరణ అన్నారు. అసలు ఈ రాష్ట్రంలో స్కీం వర్కర్లు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కోటి మంది ఉన్నారన్నారు. ఒక్కొక్కరి కుటుంబంలో మూడు నుంచి నాలుగు ఓట్లు ఉంటాయి. మరి ఈ లెక్క ఎందుకు మరిచారని ప్రశ్నించారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ కన్నా అదనంగా ఇస్తానన్న ఆ హామీని నెరవేర్చాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు 5 లక్షల గ్రాడ్యుటి అమలు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలి, చివరి జీవితంలో సగంపెన్షన్ రూపంలో ఇవ్వాలి విధి నిర్వహణలో అంగన్వాడిలు మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, ప్రమాద బీమా కల్పించాలి ఐ సి డి ఎస్ కు కేంద్ర ప్రభుత్వంలు బడ్జెట్ ఎక్కువ కేటాయించాలి, శిశు సంక్షేమ శాఖకు సరఫరా చేస్తున్న సరుకులు నాణ్యమైనవి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ప్రాజెక్టు లీడర్ శ్యామల, డి.జయలక్ష్మి, ఏఐటీయూసీ సంఘ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ లీడర్ వి మాణిక్యం, బి.సుశీల తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన అవనాపు విక్రమ్

విశాలాంధ్ర-విజయనగరం : జిల్లా ప్రజలకు వైఎస్సార్ సిపి యూత్ వింగ్ జోనల్ ఇన్చార్జ్ అవనాపు విక్రమ్,డిసిఎంఎస్ చైర్ పర్సన్ అవనాపు భావన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలంతా భోగ భాగ్యాలతో తులతూగాలని ఇకాంక్షించారు.

ప్రజలంతా ప్రభుత్వానికి అండగా నిలవాలి

రైతులకు వెనువెంటనే ధాన్యం డబ్బులు
జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు
జెడ్పీలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-విజయనగరం: ప్రజలంతా సిరి సంపదలతో సుభిక్షంగా ఉండాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ప్రపంచంలో ఉన్న తెలుగువారంతా ఈ సంక్రాంతి సుభవేళ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ, అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మన తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలు కలకాలం నిలుపుకోవాలని కోరారు. రైతులవద్దనున్న ధాన్యాన్నంతటినీ ప్రభుత్వం కొనుగోలు చేస్తూ, వెంటవెంటనే వారికి డబ్బులు చెల్లిస్తోందని, దీనివల్ల రైతులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఉద్యోగుల దీవెనలు, ప్రజలందరి అండదండలూ ప్రభుత్వానికి, వముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డికి ఎల్లప్పుడూ ఉండాలని విజ్ఞప్తి చేశారు. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా పరిషత్ ఆవరణలో సంక్రాంతి సంబ రాలు శనివారం ఘనంగా నిర్వ హించారు. ప్రాంగణాన్ని అందమైన రంగవల్లులతో అలంకరించి పండుగ శోభను కళ్లముందుంచారు. సంప్రదాయ జానపద కళలు కనువిందు చేశాయి. జెడ్పి సిఇఓ కె.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతోపాటు, కర్నూలు జిల్లా జెడ్పి ఛైర్మన్ వై.పాపిరెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. బోగిమంటలను వెలిగించారు. తప్పెటగుళ్లు, కోలాటం, గంగిరెద్దులను, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. మన సంప్రదాయ పిండి వంటలను రుచి చూశారు. సిబ్బందిని అభినందించి, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కొప్పులవెలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడుబాబు, జెడ్పి సిఇఓ రాజ్‌కుమార్, డిపిఓ శ్రీధర్‌రాజా, శ్రీకాకుళం జెడ్పి వైస్ ఛైర్మన్ జగన్‌మోహనరావు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎంఎల్ఎన్ రాజు, మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ కెవి సూర్యనారాయణరాజు, ప్రజాప్రతినిధులు, జెడ్పి సిబ్బంది, పాల్గొన్నారు.

పిండివంటలువండి నిరసన చేపట్టిన అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది

విశాలాంధ్ర-సీతానగరం: అంగన్వాడీలు తమసమస్యలు పరిష్కారం చేయాలని అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది చేస్తున్న సమ్మె 33వ రోజుకు చేరుకుంది.శనివారం సమ్మెచేస్తూ, నినాదాలుచేస్తూ పిండి వంటలు చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు.వేతన పెంపుదల,గ్రాట్యూటీని అమలు చేసి సమస్యను పరిష్కారం చేయాలని, అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడాలన్నారు.అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది కోర్కెలు తీర్చాలని వారంతా నినాదాలుచేస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం పలు సార్లు చర్చలకు పిలిచి వేతనం తప్పించి మిగిలిన డిమాండ్లను పరిష్కారం చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.ఎస్మా జీఓను రద్దు చేయాలని, తమ డిమాండ్లను పరిష్కారం చేసేంత వరకు సమ్మె కొనసాగిస్తామని చెప్పారు. ఈకార్య క్రమంలో సిఐటియు నాయకులు గవర వెంకటరమణ, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు గంట జ్యోతి, వెన్నెల రామలక్ష్మి,మండల నాయకులు మడక సత్యవతి, పి.యశోద వంగపండు లక్ష్మి, కె.శైలజ మరిశర్ల సునీత, పి సత్యవతి, రెడ్డి రామలక్ష్మి, ఎం సునీత,పుణ్యవతి తదితర అంగన్వాడీ కార్యకర్తలు ,సహాయకులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేత

శృంవరపుకోట టిడిపి యువ నేత గొంపకృష్ణ

ముగ్గులు పోటీ నిర్వహిస్తున్న దృశ్యం

బహుమతులను అందజేస్తున్న గొంపకృష్ణ

విశాలాంధ్ర-వేపాడ : సంక్రాంతి పండగను పురస్కరించుకుని మండల కేంద్రం వేపాడలో శుక్రవారం నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళ విజేతలకు శృంగవరపుకోట నియోజక వర్గం టిడిపి యువనేత రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ చేతుల మీదగా బహుమతులను అందజేశారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి సారధ్యంలో నిర్వహించిన ఈ ముగ్గురు పోటీలలో 150 మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేసి తమ ప్రతిభను కనబరిచారు. అందులో చక్కని రంగువల్లిలతో ముగ్గులకు రంగులు హద్దిన ఐదుగురు మహిళలను ఎంపిక చేశారు.వీరిలో వేపాడ గ్రామానికి చెందిన చలమూరు చిట్టితల్లి ప్రథమ బహుమతి కైవసం చేసుకుని రూ.8వేలు గెలుపొందారు. అలాగే వల్లంపూడి గ్రామానికి చెందిన కొట్యాడ గోవర్ధని ద్వితీయ బహుమతి కైవసం చేసుకోగా రూ.5వేలుగెలుపొందారు.బొద్దాం గ్రామానికి చెందిన జనపరెడ్డి భవాని తృతీయ స్థానంలో నిలవగా రూ.3 వేలు గెలుపొందారు. అలాగే వలంపూడి, వేపాడ గ్రామాలకు చెందిన తాడి రూప ఏడువాక ధనలక్ష్మిలు నాలుగు ఐదు స్థానాల్లో నిలవగా వారికి చేరో రూ.2వేలు చొప్పున బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి యువ నేత గొంప కృష్ణ మాట్లాడుతూ ప్రాచీన సాంప్రదాయాలకు నాంది పలుకుతూ నిర్వహించిన ఈ ముగ్గుల పోటీల్లో మహిళలు పాల్గొని వారి ప్రతిభను కనబరచడం ఆనందంగా ఉందన్నారు.ఈ పోటీలను న్యాయ నిర్ణేతల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించి ప్రతిభ ఆధారంగా గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేయడం గర్వంగా ఉందని అన్నారు.అలాగే మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన మహిళలకు 14న భోగి రోజు ఆదివారం నియోజకవర్గ స్థాయిలో ముగ్గుల పోటీలను శృంగవరపు కోటలోని ఆకుల డిపో వద్ద నిర్వహించడం జరుగుతుందని.ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు ప్రథమ బహుమతిగా రూ. 20వేలు,రెండో బహుమతిగా రూ. 15వేలు, మూడవ బహుమతిగా రూ10వేలు, నాలుగు, ఐదు బహుమతులుగా ఐదేసి వేలు చొప్పున అందజేయడం జరుగుతుందన్నారు.అలాగే ఉత్సాహం ఉన్న మహిళలు ఆ పోటీలలో పాల్గొని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొని బహుమతులు రాని మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బానాది ఎంపీటీసీ గొంప తులసి, గొర్లె నాగరాజు, సేనాపతి గణేష్, కోటాన అర్జునరావు, పలువురు నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ నేతృత్వంలో ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

- 70 మంది మహిళలు మండలస్థాయి ముగ్గుల పోటీలకు హాజరు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ యువనేత గొంప క్రిష్ణ నేతృత్వంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎస్.కోట పట్టణ శివారు పుణ్యగిరి ప్రయివేటు డిగ్రీ కళాశాల ఆవరణలో ఉత్సాహంగా మండల స్థాయి ముగ్గులు పోటీలు శనివారం నిర్వహించారు. సుమారు 70మంది మహిళలు, బాలికలు ముగ్గుల పోటీల్లో తలపడ్డారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి క్రిష్ణ మాట్లాడుతూ మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన ఐదుగురికి రూ.8వేలు, రూ.5వేలు, రూ.4వేలు, రూ.2వేలు, రూ.2వేలు చొప్పున నగదు బహుమతులను నేడు (ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు) ఎస్.కోటలోని పుణ్యగిరి, వివేకానంద కళాశాలల వద్ద నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి ముగ్గుల పోటీ విజేతలతో కలిపి అందజేయనున్నట్టు వెల్లడించారు. అలాగే ఈ ఐదుగురు నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంద న్నారు. ఇక సంక్రాంతి పండుగ అంటే పంటలు పండి రైతుల ఇంటికి సిరులు వచ్చే సమయం అన్నారు. అలాగే కుటుంబాలు ఎక్కడ ఉన్నా అందరూ ఒకేచోట కలిసి జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి అని గుర్తు చేశారు. మండల స్థాయి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న అందరు మహిళల కు గొంప క్రిష్ణ, టీడీపీ నాయకులు రాయవరపు చంద్ర శేఖర్, జుత్తాడ రామసత్యం, బంగారు నాయుడు మాస్టర్, గొంప క్రిష్ణ గారి సతీమణి తదితరులు బహుమతులు అందజేశారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఏఐటీయూసీ మహిళా నేత వి.మాణిక్యం, ఆసుపత్రి ఉద్యోగి సరోజిని, ఉపాధ్యాయురాలు వ్యవహరించారు.

పబ్లిక్ కుళాయిలను ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని 30, 31 డివిజన్లకు సంబంధించి పద్మావతి నగర్ సమీపంలోని వసంత విహార్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పబ్లిక్ కుళాయిలను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభించారు. శనివారం వసంతవిహార్ చేరుకున్న ఆయనకు ఎన్నో ఏళ్ల నాటి కలను సాకారం చేశారన్న కృతజ్ఞతతో అపార్ట్మెంట్ వాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఉచిత రుతిన సత్కరించారు. పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ వసంత విహార్ ఏర్పాటై దాదాపు 15 ఏళ్లు కావస్తున్నా, ఈ ప్రాంతంలో కనీస అవసరాలకు గుర్తించడం గాని, పరిష్కార మార్గం చూపడం గాని జరగలేద న్నారు. తాను శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత స్థానిక ప్రజల వినతిని పరిష్కరించే దిశగా ఈరోజు కుళాయిలను ఏర్పాటు చేసి ప్రారంభిం చామని అన్నారు. కొత్త ధర్మపురిలో వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని చేపట్టి అక్కడ నుంచి ప్రత్యేక పై పైపులైన్లు ద్వారా కుళాయిలు ఏర్పాటు చేశామన్నారు. నగరాన్ని ఎంతో సుందరంగా తీర్చిదిద్దామని ఇదంతా ప్రజల సహకారం, అధికారుల కృషి ఫలితమేనని అన్నారు. మరోసారి శాసనసభ్యునిగా ఎన్నికైనట్లయితే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దు తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి కోలగట్ల కృష్ణారావు, మారం బాల బ్రహ్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్లు ఎన్ని లక్ష్మణరావు, పతివాడ గణపతి రావు తదితరులు పాల్గొన్నారు.

ఏంటీ.. బావా....! మనకు బొత్స వస్తాడా..!

(రావిచెట్టు కబర్లు)



శనివారం సాయంత్రం.. పొలం పనులు చూసుకుని చీకటి పడుతున్న సమయంలో జామిలోని కోవెల సెంటర్‌లో రావిచెట్టుకిందకు అందరూ చేరుకుంటున్నారు. అప్పుడే అక్కడకు వచ్చిన దేముడును చూసిన ఎర్నిబాబు ఒరే.. బావా.. నూర్పు అయిపోయిందేట్రా.. అని అడిగాడు. ఆ ఈరోజుతో అయిపోయింది. ఇక ధాన్యం మిల్లుకు తీసుకువెళ్ళాలి అని దేముడు జవాబు ఇచ్చాడు. ఇంతలో అక్కడ కూర్చున్న వారంతా ఎస్‌కోట నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయంపై మాట్లాడడం మొదలు పెట్టారు. ఇంతలో ఎవరో మాటల సందడిలో ఎస్.కోటకు వైఎస్ఆర్ పార్టీ తరుపున బొత్సాసత్యనారాయణ వస్తాడట కదా.. అని అన్నాడు. దీంతో అక్కడ ఉన్న వారంతా ఆహా.. అలాగా.. ఇది ఎవరూ ఊహించి ఉండరు కదా..! అని మరొకరు అన్నారు. ఇంతలో అక్కడ అంతా ఆలకిస్తున్న ఓ రాజకీయం తెలిసిన వృద్ధుడ్ని అంతా కలిసి అడిగారు. బొత్స రావడం వలన ఏమైనా పార్టీకి లాభం ఉందా..? అని. అప్పుడు రాజకీయం తెలిసిన ఈవృద్ధుడు చేతిలో చుట్టను పక్కన బెట్టి ఏదో అంతా తనకు తెలిసినట్లుగా మాట్లాడడం మొదలు పెట్టాడు. విశాఖ ఎంపిగా బొత్స ఝాన్సీ పోటీ ఖాయమైంది కదా.. ఇప్పుడు ఎస్‌కోట పరిస్థితి అంతంత మాత్రంగా ఉందని తెలిసిపోయింది. దీంతో బొత్స సత్యనారాయణ అయితే ఇక్కడ వర్గాలు ఉండవు. అలాగే కులాల గురించి ఏనాయకుడు మాట్లాడకుండా అంతా కలిసి పనిచేస్తారని అధిష్టానం గుర్తించి ఉంటుంది. అలాగే విశాఖ పట్టణంలో అంతా తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఓట్లు పడతాయి కనుక రూరల్‌గా ఉన్న ఎస్‌కోట నుంచి అధిక మెజారిటీ వస్తే ఎంపి విజయానికి కొంత కలిసి వస్తుందని ఆలోచించి నట్లుగా ఉంది. అందుకే బొత్సను ఎస్‌కోట అని చెబుతున్నారేమో.. అని తిరిగి చుట్టను నోట్లో పెట్టుకుని ఊదడం మొదలు పెట్టాడు. ఇంతలో ఓ వృద్ధుడు తన మనసులో అనుమానం అక్కడ తెలిపాడు. మరి బొత్స వస్తే కడుబండి శ్రీనిగారి పరిస్థితి ఏంటి..! అన్నాడు.. దీనికి రిటైర్డ్ టీచర్ అయిన సూర్యనారాయణ మాస్టారు మాట్లాడుతూ ఒరే.. జగన్‌గారు అన్ని విషయాలు ఆలోచించి కేండెట్‌లను పెడతారు. కడుబండికి సొంత నియోజకవర్గమైన గజపతినగరం ఇస్తారని అంటున్నారు. అయినా రాజకీయంలో ఎవరూ కిందకు తగ్గాలని కోరుకోరు. అందరూ పైచేయి సాదించేందుకే ప్రయత్నిస్తారు. అందరూ రాజకీయంగా అంతా తెలిసిన వారే. ఎత్తుకు పైఎత్తులు వేయడం అలవాటు చేసుకున్నారు. అయినా కేండెట్‌లను ప్రకటించికుండా మనలో మనం ఎందుకు ఈడిస్కషన్‌లు చేసుకోవడం.. అని చిరాగ్గా అన్నారు. దీంతో అందరూ సరే అని తిరిగి ధాన్యం గురించి మాట్లాడుకోవడం మొదలు పెట్టారు....!

కొత్తవలస, గుచ్చిమి గ్రామాల్లో వీక్షిత్ భారత్ యాత్రా కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలో వికషిత్ భారత్ సంకల్పయాత్ర సీతానగరం మండలంలోని కొత్త వలస, గుచ్చిమి శన గ్రామపంచాయతీలలో శనివారం నిర్వహించారు. వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా వివిధ విభాగాల నుండి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వైద్య శిబిరాలు నిర్వహించి సాధారణ వైద్య పరీక్షలు మాత్రమే కాకుండా క్షయ, సికిల్ సెల్ ఎనీమియా వంటి వాటిని గుర్తించుటకు వైద్య పరీక్షలు చేయడం జరుగుతోంది. ప్రధాన మంత్రి ఉజ్వల్ యోజన క్రింద నమోదు, వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా స్థానికంగా ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాల్లో గెలుపొందిన మహిళలకు, విద్యార్థులకు, క్రీడాకారులకు, కళాకారులకు గ్రామ సభలలో భాగంగా సత్కరించారు. డ్రోన్ ప్రదర్శనలు, స్వయం సహాయక సంఘాల ప్రదర్శనలు, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మంది రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు ఇందులో భాగంగా జరిగాయి. అయుష్మాన్ కార్డులనుపంచాయతీలలో పంపిణీ చేశారు. కార్యక్రమానికి సంబందించి కరపత్రాలను కూడా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్, ఈఓపిఆర్డీ కుమార్ వర్మ,సర్పంచులు రెడ్డి అనిత అప్పల నాయుడు, మర్రాపు శ్రీదేవి దనంజయ నాయుడు, సెక్రెటరీలు గౌతమి,ధనలక్ష్మి,సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది,నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రలో రాజకీయ పార్టీలు వెలమలకు అధిక ప్రాధాన్యత నివ్వాలి

వెలమ సంక్షేమ సంఘం రాష్ట్రఅధ్యక్షుడు లగుడు గోవిందరావు డిమాండ్

విశాలాంధ్ర-వేపాడ: ఉత్తరాంధ్ర ప్రాంతంలో 50లక్షలకు పైబడి ఉన్నటువంటి వెలమ సామాజిక వర్గానికి అన్ని రాజకీయ పార్టీలు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని వెలమ సంక్షేమం సంఘం రాష్ట్రఅధ్యక్షుడు లగుడు గోవిందరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రం వేపాడ ప్రెస్స్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోవు పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలు పార్టీలకు అతీతంగా జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి నేటి వరకూ వెలమలను విస్మరిస్తూ వస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా సీఎం జగన్ స్పందించి వెలమలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు వెలమ నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లగుడు డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రం లోని అన్ని జిల్లాలలో వెలమ సామాజిక భవనాలకు స్థలాలు కేటాయించాలన్నారు. వెలమ సామాజిక వర్గాన్ని బిసీ డి నుండి బిసీ ఏ జాబితాలోకి మార్చాలన్నారు. వెలమల హక్కుల సాధన కోసం ఈ నెల 30నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ప్రజా చైతన్య యాత్రలు చేపడతామని వెలమ సొదరులంతా అధిక సంఖ్యలో పాల్గొని చైతన్య యాత్రలను విజయవంతం చేయాలని రాష్ట్ర వెలమ సంఘం అధ్యక్షుడు లగుడు గోవిందరావు కోరారు.

బహుళ జాతీయ సంస్థ ఏప్ సొల్యూట్ వ్యవస్థాపకుల సీతం సందర్శన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఏప్ సొల్యూట్ వ్యవస్థాపకులైన మడస పాపారావు, మడస కల్పలత సీతం ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించారు. ఇంతకు ముందే ఏర్పరచుకున్న అవగాహనా ఒప్పందం ప్రకారమే సీతం ను సందర్శించినట్లు కల్పలత తెలిపారు. ఏప్ సొల్యూట్ ఎస్ఎపి కు సంబంధించిన విస్తృత సేవలందిస్తున్న బహుళజాతీయ సంస్థ. ఏప్ సొల్యూట్ కు జర్మనీ, యుకె, ఫ్రాన్స్,స్పెయిన్ , ఆస్ట్రియా , స్విట్జర్లాండ్ , చైనా , దుబాయ్ దేశాలో వాణిజ్య సంస్థలు గలవు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల ఆలోచనా సరళిలో నిర్దుష్టమైన మార్పు రావాలనీ క్రమశిక్షణతో బాటు నిబద్ధత ఉండాలన్నారు. ఐటి రంగంలో ప్రస్తుతం కనబడుతున్నట్లున్న నిరుద్యోగ సమస్య నిజంగా చూస్తే కంపెనీలు ఆశించే పనితనానికీ విద్యార్థుల సామర్థ్యానికీ మధ్య పొంతన లేకపోవడమే అనీ, భారతదేశంలో ఐటి రంగంలో తరగని ఉద్యోగావకాశాలు ఉన్నాయనీ కల్పలత అభిప్రాయపడ్డారు. ఈ సంభాషణ లో పాల్గొన్న సీతం డైరెక్టర్ మజ్జి శశిభూషణ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డి.వి.రామమూర్తి , ట్రైనింగ్ ఎండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ డి. అవినాష్ బాబు ఈ సూచనలను అంగీకరిస్తూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును మెరుగైన ఉద్యోగావకాశాలను అందించే ఏ ప్రతిపాదనైనా సీతం కళాశాల స్ఫూర్తితో అమలు చెయ్యగలదని హామీ ఇచ్చారు

మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసరాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్"శుక్రవారం ప్రతి సంవత్సరం చేపడుతున్న సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ఉన్న సుమారు 30 మంది నిరుపేదలకు సంక్రాంతి పండుగ సందర్భంగా నిత్యావసర సరుకులు, మరియు దుప్పట్లు, "మదర్ తెరిసా సేవా సంఘం అధ్యక్షులైన త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో, అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ లో పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు త్యాడ వేణుగోపాలం, సభ్యులు శ్రీనివాస్, ఝాన్సీ, తనీష్, సత్యరావు పాల్గొన్నారు.

సంస్కృతీ సాంప్రయదాయాలకు ప్రతిబింబాలు రంగోలీ పోటీలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలు రంగోలీ పోటీలు. ఇలపై రంగుల హరివిల్లులు రంగోలీ పోటీలు. శనివారం ఉదయం ఆనందగజపతి ఆడిటోరియం లో వాజీ ఛానల్ నిర్వహించిన రంగోలి పోటీలు మంత్రముగ్ధులను చేశాయి. రమణుల మునివేలి కొసలు తగిలిన ముగ్గ పొడులు మట్టిపైపడి మనోహర చిత్రాలుగా రూపుదిద్దుకున్నాయి. సృజనాత్మకతకు అద్దం పట్టాయి. పల్లె అందాలు, సంక్రాంతి సొగసులు ప్రస్ఫుటమయ్యాయి. ఆనంద గజపతి ఆడిటోరియం లో వాజీ ఛానల్ నిర్వహించిన రంగోలి పోటీలకు అతిథిగా విచ్చేసిన ప్రముఖ టీవీ, సినీ నటి పూజామూర్తి(గుండమ్మ కథ ఫేమ్) సందడి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముగ్గ వేయడం మన సంప్రదాయంలో ఒక భాగం అని, మగువల చేతుల్లోంచి అలవోకగా నేలపైకి జాలువారి, చూపరులను కట్టిపడేసే అద్భుతమైన, అందమైన ఒక నైపుణ్యం ముగ్గ అని అన్నారు. ముగ్గులు మగువల ప్రతిభకు తార్కాణాలని, ముగ్గులు మన సంస్కృతిలో పెనవేసుకుపోయాయని అన్నారు . వాజీ రంగోలీ పోటీల వద్ద ఇక్కడ వాతావరణం చూస్తే సంక్రాంతి పండుగ ముందే వచ్చేసిందని పేర్కొన్నారు .ఒక్కో ముగ్గు ముగ్ధమనోహరంగా రూపుదిద్దుకుంది అని రంగురంగులను రంగరించుకుని సరికొత్త కళను ఆవిష్కరించాయి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. వాజీ చానల్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 28 ఏళ్లుగా భారతీయ సనాతన సాంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణలో భాగంగా మహిళలను ప్రోత్సహించేందుకు రంగోలీ పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే కడుబండికి మళ్లీ టిక్కెట్ ఇవ్వొద్దు..

- స్థానికుల్లో ఎవరికైనా టిక్కెట్ ఇవ్వండి
- స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలకు ఎమ్మెల్యే కడుబండి కనీస గౌరవం ఇవ్వరని ధ్వజం
- అధిష్టానం మా మాట వినకుంటే రాజీనామాలకు సిద్ధం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : స్థానికేతరుడైన ప్రస్తుత ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకి రానున్న ఎన్నికల్లో ఎస్.కోట వైఎస్సార్సీపీ టిక్కెట్ ఇవ్వొద్దు. మా నియోజకవర్గానికి సంబంధించి ఎవరైనా సీనియర్ నాయకుడికి టిక్కెట్ ఇచ్చినట్టయితే గెలిపించుకుని వచ్చి మీ చేతుల్లో పెడతామని ఎస్.కోట ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, జెడ్పిటీసీ ఎం.వెంకటలక్ష్మి, కొత్తవలస వైస్ ఎంపీపీ మేలాస్త్రి అప్పారావు, ఎస్.కోట మేజర్ పంచాయతీ సర్పంచ్ జి.సంతోషికుమారి, కొత్తవలసకు చెందిన రాష్ట్ర అయ్యారక, యాత కార్పొరేషన్ డైరెక్టర్లు రామన్నపాత్రుడు, పీఎస్ఎన్ పాత్రుడు, డి.రమణ, వేపాడ మండలానికి చెందిన నెడ్ క్యాప్ డైరెక్టర్ పద్మావతి, పలు మండలాల సీనియర్ వైఎస్సార్సీపీ నాయకులు మోపాడ గౌరినాయుడు, దేముడు మాస్టర్, దుళ్ల వెంకటరమణ, కేతా వీరన్న, సర్పంచులు, ఎంపీటీసీలు అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. మా మాటను అధిష్టానం పట్టించుకోకుండా ఎస్.కోట ఎమ్మెల్యే టిక్కెట్టుని మళ్లీ కడుబండికి ఇచ్చినట్టయితే పార్టీకి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని నాయకులు ప్రకటించారు. ఎస్.కోటలోని సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో ప్రస్తుత ఎమ్మెల్యే కడుబండికి వ్యతిరేకంగా ఐదు మండలాల వైఎస్సార్సీపీ నాయకులు అత్యవసరంగా శనివారం సమావేశం నిర్వహించారు. జేసీఎస్ ఎస్.కోట మండల మాజీ కన్వీనర్ కారుకొండ వెంకటరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు గత 2019 ఎన్నికల్లో ఎంతో కష్టపడి పనిచేసి టీడీపీ అభ్యర్థిపై సుమారు 12వేల ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యేగా కడుబండిని గెలిపించుకోగలిగాం. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎస్.కోట ఎమ్మెల్యే సీటు గెలిచామన్న ఆనందం కొద్ది రోజుల్లోనే ఆవిరైపోయింది. ఎమ్మెల్యేగా ఉన్న కడుబండి సీనియర్ నాయకులకు, సర్పంచులకు, ఎంపీటీసీలకు కనీస గౌరవం ఇవ్వరు. పైపెచ్చు గత టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో కూడా మేం భయపడకుండా గ్రామస్థాయి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనే వాళ్ళం. మన పార్టీకే చెందిన ఎమ్మెల్యే కడుబండి సొంత పార్టీ నాయకుల పైనే కక్ష కట్టి దుర్మార్గంగా వ్యవహరించడం, టీడీపీ వారితో కుమ్మక్కై వారితో కొట్టించి మాపై పోలీసు కేసులు బనాయించడం, సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల సమయంలో టిక్కెట్ల కేటాయింపు ఇష్టానుసారంగా చేశారని, టీడీపీ వారికి కొమ్ముకాసి మాకు నష్టం చేకూర్చారని, మేం కలిసేందుకు కూడా అవకాశం ఇచ్చేవారు కాదని ధ్వజమెత్తారు. పార్టీలో ఉన్న ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులను పట్టించుకోకపోతే నువ్వు ఎవరిని పట్టించుకుంటావని ఆవేదన వ్యక్తంచేశారు. మా వార్డు, గ్రామ పర్యటనలకు వచ్చిన సందర్భంలో కూడా ఎమ్మెల్యే కడుబండి సమాచారం ఇవ్వకుండా కొద్ది మందితో కార్యక్రమాలు మమ అనిపించి వెళ్లిపోయే వారని విమర్శించారు. మాకు ఇష్టమైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నాసరే ఎమ్మెల్యే కడుబండి తీరు కారణంగా ఈ ఐదేళ్లు నరకయాతన అనుభవించామని, ఎన్నికల్లో డబ్బులు ఖర్చుచేసినా ఎమ్మెల్యే కడుబండి..టీడీపీ నేతలతో చేసిన కుమ్మక్కు రాజకీయాలు కారణంగా కూడా గెలవలేకపోయిన పరిస్థితి తలెత్తిందని పలువురు నాయకులు వాపోయారు.

ప్రసంగిస్తున్న దేముడు మాస్టార్

స్థానికేతరుడైన ఇలాంటి ఎమ్మెల్యే కడుబండికి మళ్లీ టిక్కెట్ ఇస్తే పార్టీకి రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఉత్పన్నమవుతుందని హెచ్చరించారు. కేవలం గౌరవం, ప్రతిష్ట కోసమే గ్రామ, మండల స్థాయి రాజకీయాల్లో కొనసాగుతున్నట్టు నాయకులు స్పష్టం చేశారు. నాయకులకు కనీస గౌరవం ఇవ్వని, స్థానికేతరుడైన కడుబండికి అధిష్టానం ఎమ్మెల్యే సీటు కేటాయించకుండా ఈ నియోజకవర్గ పరిధిలోని ఏ ఒక్క నేతకు ఇచ్చినా ఫర్వాలేదన్నారు. కడుబండికి టిక్కెట్ ఇవ్వొద్దనే విషయాన్ని మంత్రి బొత్స, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు చిన్న శ్రీను, రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఇతర రాష్ట్ర నేతల దృష్టికి కూడా తీసుకెళ్లామని వైఎస్సార్సీపీ నాయకులు తెలియజేసారు. ఈ సమావేశంలో ఐదు మండలాల పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు, పలు కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మాట్లాడారు. ఇదిలావుండగా విశాఖ పార్లమెంటు అభ్యర్థిగా బొత్స ఝాన్సీ లక్ష్మిని ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఆమెను భారీ మెజారిటీతో ఎంపీగా గెలిపించుకుంటామని నాయకులు ప్రకటించారు.

చిక్కాల అరుణకి సత్కారం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: పూసపాటిరేగ ఏఎంసీ చైర్ పర్సన్ గా నియమితులైన చిక్కాల అరుణకుమారిని జిల్లా తెలగా సంక్షేమ సంఘం శనివారం ఘనంగా సన్మానించింది. పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా అరుణకుమారి తాజాగా పదవీ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నెల్లిమర్ల పట్టణంలోని చిక్కాల స్వగృహం వద్ద జిల్లా తెలగా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమం ఏర్పాటు చేశారు. తమ కులానికి చెందిన మహిళ ఏఎంసీ చైర్ పర్సన్ గా పదవిని స్వీకరించడం ఆనందంగా ఉందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లంట్ల వెంకట రామారావు కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలన్నారు. జిల్లాలో అధిక శాతమున్న తెలగా కులస్తులు అన్నిరంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అందరూ ఐక్యంగా ఉంటూ అభివృద్ధి చెందాలని పివిఆర్ సూచించారు. ఈ సందర్భంగా నెల్లిమర్ల నగర పంచాయతీ వైసీపీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, 5, 11 వార్డుల కౌన్సిలర్లు చిక్కాల సుమతి, చిక్కాల సంతోష్ కుమార్ ను సంఘం తరుపున సత్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు గంటా అప్పలరాజు, గంటా సతీష్, పి లక్ష్మణరావు, ఎం శ్రీనివాసరావు, యాలాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి వసతిని ప్రారంభించిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండలం, తిమిడి గ్రామంలోని మెట్టవారి కళ్లాల వద్ద గ్రామ పంచాయితీ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 4.50 లక్షలతో పూర్తయిన మంచినీటి సదుపాయం పనులను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు స్థానిక, మండల ప్రజాప్రతినిధులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సంది సోమేశ్వరరావు, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, స్థానిక సర్పంచ్ ఒబ్బిన త్రినాదమ్మ, ఎం.పి.టి.సి పదాల ధర్మారావు, వైస్ సర్పంచ్ బర్ల స్వామినాయుడు, మాజీ ఎం.పి.టి.సి శేఖర్, వశి మాజీ సర్పంచ్ కె.వెంకటరావు, నాయకులు ఒబ్బిన సతీష్, అప్పలనాయుడు, గంగేష్, గంగరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న బి.సి.కాలనీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు

విశాలాంధ్ర తెర్లాం/ బాడంగి : మండలం - రావివలస గ్రామం గ్రామీణ ప్రాంత ప్రజల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు.శనివారం సాయంత్రం రావివలస గ్రామంలో జగనన్న బి.సి కాలనీ రోడ్డు ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు ప్రారంభించారు.గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రావివలస గ్రామ ప్రజల కోరిక మేరకు కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పించడం పట్ల స్థానిక ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే శంబంగి సోదరులకు స్థానిక సర్పంచ్ వైసీపీ నాయకులు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల నాయుడు,వైస్ ఎంపీపీ బొమ్మినాయని రమేష్, సర్పంచ్ గణేష్ రాజు,ఎంపీటీసీ సింహాచలం, మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మినాయని వెంకట నాయుడు,జెసిఎస్ కన్వీనర్ శంకర్రావు,మాజీ సర్పంచ్ పూడి ఆనందరావు,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంభరాలు

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలోని తహ శీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జి. హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం సం క్రాంతి సంభరాలును ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయ ఆవరణలో భోగి మంటలను వేసి ఆనందించారు. అనంతరం సంక్రాంతి నేపథ్యంలో పండగ వాతావరణాన్ని కార్యాలయంలో ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా సిబ్బందికి స్వీట్లును పంచిపెట్టారు. పండగను సిబ్బంది అంతా ఘనంగా జరుపుకోవాలని, నిరంతరం విధి నిర్వహణలో ఉన్న అందరూ ఈపండగను ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈసంభరాలకు తహశీల్దార్ తన కుటుంబ సమేతంగా హాజరై పండగను నిర్వహించారు. అలాగే కార్యక్రమానికి అతిధిలుగా మండల వైకాపా అధ్యక్షుడు గొర్లె రవికుమార్‌తోపాటు వైస్ఎంపిపి గేదెల వెంకటరావు, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కిలారి సూర్యారావు, సర్పంచ్‌లు సూరిదేముడు, చందు,రవితోపాటు పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు నిత్యావసరాలు పంపుణీ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల నగర పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను శనివారం పంపిణీ చేశారు. తమ డిమాండ్లను నెరవే ర్చాలని కోరుతూ నగర పంచాయ తీకి చెందిన 35 మంది పారిశుధ్య కార్మికులు సుమారు నెల రోజుల పాటు సమ్మె చేపట్టిన విషయం తెలిసిందే. సమ్మె కాలంలో వారు పడిన ఇబ్బందులను గుర్తించిన జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ లోకం మాధవి వారికి సాయమం దించేందుకు ముందుకొచ్చారు. ఆమె సమకూర్చిన నిత్యావసర సరుకులను నెల్లిమర్ల పట్టణ జనసేన పార్టీ నాయకుడు రవ్వా నాగేంద్రవర్మ(నాని) శుక్రవారం రాత్రి పారిశుధ్య కార్మికులకు అందజేశారు. పారిశుధ్య కార్మికులకు జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గోవింద్, శ్రీనివాస్, వాసు, గిరి, భాష, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లాకు రాక

విశాలాంధ్ర-విజయనగరం : విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శనివారం సాయంత్రం జిల్లాకు చేరుకుంటున్నారు. మంత్రి హైదరాబాద్ నుంచి నగరానికి చేరుకొని 14 నుంచి 16వ తేదీ వరకు నగరంలోని తన నివాసంలో వుంటారు.

తెలుగుదేశం శ్రేణుల్లో నూతన ఉత్సాహం

సోమలింగాపురం కంచుకోటకు బీటలు

వైసీపిని వీడి 150 కుటుంబాలు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలంలో సోమలింగ పురంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన బహిరంగ సభలో చుట్టుప్రక్కల పరిసర గ్రామాలనుండి సుమారు 150 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నాయి దీంతో మండల తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం కలిగింది. ఇంతవరకు స్తబ్దంగా ఉన్నటువంటి మండల నాయకులు కూడా ఈ చేరికలతో వాళ్లలో జోష్ మొదలయ్యింది. వైయస్సార్సీపీకి కంచుకోట అయినా సోమలింగా పురంలో పరిసర గ్రామం నుండి వచ్చిన 150 కుటుంబాలు చేరడంతో ఓ సంచలనం అయింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చీపురుపల్లి నియోజకవర్గ అభ్యర్థి కిమిడి నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో కేలకనేతగా ఉన్నటువంటి మంత్రి సత్యనారాయణ, జిల్లాలో అన్ని తానై వ్యవహరిస్తున్నటువంటి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసరావు సాగునీరు పై గాని, పోలవరం నుండి సాగునీరు తె స్తానని మాట ఇచ్చినటువంటి మంత్రి బొత్స సత్యనారాయణ గాని వాటిపై దృష్టి సారించిన దాఖలాల్లేవని నాగార్జున మండిపడ్డారు. వాళ్ల మాత్రమే పలు వ్యాపారాలు చేసుకొని బాగుపడ్డారు కానీ ప్రజలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందన ఉన్నారని అన్నారు. ఇకనైనా అందరూ కళ్ళు తెరిచి వచ్చే ఎన్నికల్లో అధికార పక్షానికి తగిన గుణపాఠం చెప్పాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసి నాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కెంగువ ధనంజయ, తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణ మోడర్న్‌రైస్‌మిల్ పై క్రిమినల్ కేసు నమోదుకు అదేశాలు

విశాలాంధ్ర-పార్వతీపురం : రైతుల వద్ద నుండి అదనంగా ధాన్యం తీసుకుంటే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఈ నెల 7వ తేదీన హెచ్చరించినప్పటికి అందుకు పాల్పడిన పాలకొండకు చెందిన శ్రీ సత్యనారాయణ మోడర్న్ రైస్ మిల్ పై క్రిమినల్ కేసు శని వారం బుక్ చేశారు. వివరాలు పరిశీలిస్తే జియ్యమ్మవలస మండలం అలమండ గ్రామానికి చెందిన డోల్లు సతీష్ తన ధాన్యాన్ని విక్రయించగా పాలకొండకు చెందిన శ్రీ సత్యనారాయణ మోడర్న్ రైస్ మిల్ కు రవాణా చేశారు. అయితే 62 కిలోలు అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు సంబంధించిన మొత్తాన్ని మోడర్న్ రైస్ మిల్ యాజమాన్యం ఫోన్ పే ద్వారా చెల్లించాలని డిమాండ్ చేయడంతో సతీష్ తప్పనిసరి పరిస్థితిలో చెల్లించారు. ఇదిలా ఉండగా తన వద్ద ధాన్యం డిమాండ్ చేయడం, ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లింపులపై నేరుగా జిల్లా కలెక్టర్ కు సతీష్ శుక్రవారం పిర్యాధు చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తక్షణం స్పందించి క్రిమినల్ కేసు పెట్టాలని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం డి నాయక్ ను ఆదేశించగా పాలకొండ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు. సతీష్ కు ముందుగా అతను చెల్లించిన నగదును వెంటనే ఇప్పించారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పందిస్తూ ఒక్క గింజ ధాన్యం అదనంగా తీసుకున్నా చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ హెచ్చరించినా ప్రవర్తన మార్చుకోకపోతే చట్ట రీత్యా చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. రైతులు ఒక్క గింజ ధాన్యం కూడా అదనంగా మిల్లర్లకు ఇవ్వరాదని ఆయన కోరారు. రైతులను దోపిడీ చేయుటకు ప్రయత్నిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నామని ఆయన అన్నారు. ఒక్క గింజ కూడా అదనంగా ఇవ్వవద్దని, ఎవరైనా అడిగితే వెంటనే ధాన్యం కొనుగోలు జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్లు 08963-293037, 7702003582., జిల్లా కలెక్టర్ సిసి ఫోన్ నంబరు - 8333813243 కు వెంటనే సమాచారం అందించాలని ఆయన కోరారు.

కెఆర్ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాంతారావు యాదవ్ సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కె ఆర్ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బి కాంతారావుయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడ్డ పత్రిక సమావేశంలో విజయనగరం ప్రజలకు, ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల కు మరియు పేద బడుగు బలహీన వర్గాల వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియటం జరిగింది. ఈ సందర్భంగా పేదలకు బియ్యం ప్యాకెట్ల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ట్రస్ట్ చైర్మన్ కాంతారావు యాదవ్ మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుంచి విజయనగరం లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నాను. రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులుగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి నాకు ఉన్నదాంట్లో కొంత మేర నా ప్రాంత వాసులకు పేదలకు సహాయ సహకారాలు అందించాలన్న సంకల్పంతో ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నాను. నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీ కుటుంబం ఆర్థికంగా ఆరోగ్యంగా ఈ పండగ వాతావరణం పరిపూర్ణం చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలియజేశారు. విజయనగరం నియోజకవర్గ ప్రజలకి సేవ చేయడానికి గాని సహాయ సహకారాలు అందించడానికి కానీ ఎల్లప్పుడూ ముందుంటానని మనవి చేశారు. ప్రతి వ్యక్తి ఆర్థికంగా ఆరోగ్యంగా చైతన్యంగా జీవించాలంటే ఆ వ్యక్తులకి విచ్చే వైద్య సామాజిక పరంగా సహాయ సహకారాలు ఉండాలి కాబట్టి నా వంతు ఇక్కడ ఉన్న పేదలకు గాని విద్యార్థులకు గాని పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు గాని అన్ని విధాల సహాయ సహకారాలు అందించడానికి ముందుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సారిపల్లి రవి కిషోర్, బోని సతీష్, రాము నాయుడు, లోకేష్,వినోద్ పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఆద్వర్యంలో "జన్ భాగీదరీ" ప్రత్యేక కార్యక్రమాలు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయవాడలో అతిపెద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ 125 అడుగుల విగ్రహవిష్కరణ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టినజన్ భాగీధరి కార్యక్ర మంలో భాగంగా రెడ్ క్రాస్ సొసైటీ విజయనగరం శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఈ నెల 9 నుండి 19 వరకు వివిధ సేవ కార్యక్రమాలును రూపొందించడం జరిగిందని రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి కె.సత్యం శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ.. ఈసేవా కార్యక్రమంలో భాగంగా రెడ్ క్రాస్ విజయనగరం వారు యువతకు రక్తదానం పైన అవగాహన చేస్తూ శుక్రవారం,శనివారం రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరిగింది.పదిహేను మంది రక్తదానం చేసిన ఈ శిబిరంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కె ఆర్ డి ప్రసాద్ రావు, కార్యదర్శి కె. సత్యం,మెనేజింగ్ కమిటీ సభ్యులు,సిబ్బంది, స్వచ్ఛంద రక్తదాతలు పాల్గున్నారు.

జీ ఎమ్మార్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పేదలకు, వృద్దులకి వికలాంగులకి బట్టల పంపిణీ

విశాలాంధ్ర-తెర్లాం: పాములవలస గ్రామ పంచాయతీలో జీ ఎమ్మార్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పేదలకు వృద్దులకి వికలాంగులకి సంక్రాంతి సందర్భంగా బట్టలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకి సర్పంచ్ చప్ప ఈశ్వరరావు, జీ ఎమ్మార్ ఫౌండేషన్ ప్రతినిధి కొల్లి వెంకట రమణ గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

16న గోపూజ కార్యక్రమం టిటిడి ప్రోగ్రాం అధికారి జె శ్యామ్ సుందరం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో విజయనగరం,మన్యం జిల్లాలలో ఈనెల 16న గోపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టిటిడి ప్రోగ్రాం అధికారి జే శ్యామ్ సుందరం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 16న కనుమ పండుగ రోజు సందర్భంగా గోవులను పూజించడం వల్ల ఎంతో శ్రేష్టమన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆ రోజున విజయనగరం జిల్లా టిటిడి కళ్యాణ మండప ఆవరణలో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఉదయం 9 గంటలకు, అలాగే మన్యం జిల్లా పార్వతీపురం గరుగుబల్లి మండలంలో గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.కావున భక్తులంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. గోవులను పూజించడం వలన సకల దేవతలకు పూజించినట్లేనన్నారు

నేటితో ముగియనున్న ధనుర్మాస పూజలు

నేడు గోదాదేవి కళ్యాణమునకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-సీతానగరం: స్థానిక శ్రీశ్రీశ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో, లచ్చయ్యపేట శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గత నెల రోజులుగా జరుగుతున్న ధనుర్మాస పూజలు నేటితో ముగియనున్నాయి.సోమవారం వేకువ జామున పాలాభిషేకంను ఘనంగా నిర్వహించారు. గత నెల రోజులుగా శాస్త్రోకంగా భక్తుల గోవింద నామస్మరణతో స్వామి వారికి పూజలను భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు.అర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు మురారిలు ఆద్వర్యంలో నిర్వహించారు.ప్రతీ రోజు పల్లకిసేవను గోవింద భక్తులు,మహిళలు, సాధారణ భక్తులు పాల్గొని నిర్వహించారు. ఇదిలాఉండగా ఆలయంలోనవనీత ఉత్సవం,పాలాభి శేఖం,పూళంగిసేవ, కుడారై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని అర్చకులు శ్రీనివాసాచార్యులు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులుస్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఇదిలా ఉండగా గెద్దలుప్పి సెంటరులో ఉన్న శ్రీశ్రీశ్రీ సత్యనారాయణస్వామి దేవాలయం ఆలయంకమిటీ ధర్మకర్త గొట్టాపు కూర్మినాయుడు, సర్పంచ్ నడిమింటి రామకృష్ణ, గ్రామపెద్దలు ఆధ్వర్యంలో

కూడా ధనుర్మాస పూజలను ఘనంగా నిర్వహించారు.నేడు ఆదివారం నాడు ఈమూడు ఆలయాల్లో ధనుర్మాస పూజలలో ముగింపు రోజున నిర్వహించనున్న గోదాదేవి కళ్యాణంకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అర్చకులు శ్రీనివాసాచార్యులు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

నేరం చేయకపోతే విచారణలకు హాజరు కావచ్చు కదా..?

టీడీపీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున

విశాలాంధ్ర-విజయనగరం : శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకూ జగన్ మోహన్‌రెడ్డి తీరును, పెత్తందరీ పోకడలను వైకాపా ఎమ్మెల్యేలు, ఎంపీలే బహిరంగంగా ఎండగడుతున్నారని విజయనగరం జిల్లా టీడీపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్ జేబు సంస్థ అయిన సీఐడీని అడ్డం పెట్టుకొని చంద్రబాబుపై కక్ష సాధింపు చర్యలకు, నీలి మీడియాలో దుష్ప్రచారాలకు దిగుతున్నారని ఆరోపించారు. తీవ్ర నేరారోపణలకు సంబంధించి జగన్ రెడ్డిపై 38 కేసులు నమోద్కె ఉన్నాయని గుర్తు చేశారు. రూ.43 వేల కోట్ల దోపిడీపై సీబీఐ, ఈడీ చార్జిషీట్లు కూడా వేసిందని.. సదరు కేసులకు సంబంధించి 3,500 వాయిదాలు తీసుకున్నారని తెలిపారు. ఇది దేశంలో రికార్డు అన్నారు. తాను నేరం చేయకపోతే, శిక్ష పడుతుందనే భయం లేకపోతే కోర్టు విచారణలకు హాజరై తుది తీర్పు పొందవచ్చు కదా? అని ప్రశ్నించారు. శిక్ష పడుతుందనే భయంతోనే కోర్టు విచారణలకు గైర్హాజరవుతూ, 12 ఏళ్ల నుంచి 3,500 వాయిదాలు తీసుకున్నారని గుర్తు చేశారు. జగన్‌రెడ్డి చేసిన నేరాలకు జన్మజన్మలకూ యావజ్జీవ శిక్ష పడాల్సి ఉంటుందన్నారు. జగన్ ఒత్తిడితో సీబీఐ నమోదు చేసిన కేసుల్లో చంద్రబాబు వ్యక్తిగతంగా ఆర్థిక ప్రయోజనం పొందినట్టు ఎలాంటి ఆధారాలనూ చూపలేకపోయిందని తెలిపారు. హైకోర్టు ఈ విషయాన్ని వ్యాఖ్యానించి బెయిల్ మంజూరు చేసిందన్నారు. ఎటువంటి ఆధారాలూ లేకపోవడం వల్లే చంద్రబాబు, ఇతర టీడీపీ నేతలపై పెట్టిన కేసుల్లో సీఐడీ చార్జ్ షీటు వేయలేకపోయిందని తెలిపారు. జగన్ రెడ్డిపై మోపిన కేసుల్లో ఒక ఏడాదిలోనే సీబీఐ, ఈడీ చార్జ్ షీట్లు వేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జగన్ 16 నెలలు జైల్లో ఉన్నారని.. అతని కుటుంబ ఆస్తులు జప్తు అయ్యాయని వివరించారు. 2004లో రూ.1.73 కోట్లు మాత్రమే ఆస్తి కలిగి ఉన్న జగన్.. 19 ఏళ్లలో రూ.4 లక్షల కోట్లకు ఎలా అమాంతం ఎగబాకాడని ప్రశ్నించారు. ఈ స్థాయిలో పెరిగిన మరో ముఖ్యమంత్రి దేశంలో ఎవరూ లేరని ఎద్దేవా చేశారు. "అందరి ముఖ్యమంత్రుల కంటే జగన్ గొప్పవాడా? కాదు.. రాష్ట్రాన్ని నిలువు దోపిడీ చేసి రూ.4 లక్షల కోట్లు కొల్లగొట్టారు. 16 లిస్టెడ్ కంపెనీలు, మరో 50 సూట్ కేస్ కంపెనీలు, వేలాది ఎకరాలు, 5 నగరాల్లో అదిరిపోయే ప్యాలెస్లు ఆయనకు ఎలా వచ్చాయి? 2004లో అప్పుల వల్ల హైదరాబాద్‌లో ఉన్న ఇల్లు అమ్ముకునే స్థితిలో ఉన్న జగన్ రెడ్డి.. 19 ఏళ్లల్లోనే రూ.4 లక్షల కోట్లు ప్రజా సంపద కొల్లగొట్టారు" అని విమర్శించారు. తన నిలువు దోపిడీపై ప్రజల దృష్టిని మళ్లించేందుకు అధికార దుర్వినియోగంతో ఒత్తిడి చేసి సీఐడీతో చంద్రబాబు మీద అక్రమ కేసులు పెట్టి 53 రోజులు జైలు నిర్బంధంలో పెట్టారని తెలిపారు. జగన్‌ను 16 నెలలు జైల్లో పెడితే ఆయన అవినీతి మీద దేశంలోనూ, ప్రపంచంలోనూ పెద్ద చర్చ జరిగిందని... ప్రజలు ఆయనకు మద్దతుగా రోడ్ల మీదకు రాలేదని చెప్పారు. అదే చంద్రబాబును 53 రోజులు అక్రమంగా జైల్లో పెడితే.. ఆయన అభివృద్ధిపై దేశ వ్యాప్తంగా చర్చ జరిగిందని, ప్రపంచ వ్యాప్తంగా 70 దేశాలలో సంఫీభావ ప్రదర్శనలు చేపట్టారని గుర్తు చేశారు. జలయజ్ఞంలో ధన యజ్ఞం నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి జగన్ తండ్రి పాలనలో చంద్రబాబుపై 14 సభా సంఘాలు, నాలుగు న్యాయ విచారణలు, మూడు మంత్రివర్గ ఉపసంఘాలు, ఒక సీఐడీ విచారణ చేయించారని.. ఒక్కటి కూడా కోర్టులో నిలువలేదని తెలిపారు. జగన్ పాలనలో చంద్రబాబుపై 13 అక్రమ కేసులు పెట్టగా.. దేనికీ ఆధారాలు చూపలేదన్నారు.

న్యాయస్థానాలే తప్పు పట్టాయి...

జగన్ అవినీతి, అక్రమాలను పలు సందర్భాల్లో కోర్టులు, న్యాయమూర్తులు తప్పు పట్టిన విషయాన్ని నాగార్జున గుర్తు చేశారు. "మీరు రూ.43 వేల కోట్లు ఎలా సంపాదించారు" అని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆల్తాబ్ ఆలం జగన్‌ను ప్రశ్నించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. తన సర్వీసులో ఇటువంటి కుంభకోణం చూడలేదు.. ఇన్ని కోణాలున్న కేసు చూడలేదని సీబీఐ మాజీ డైరెక్టర్ వ్యాఖ్యానించారని తెలిపారు. "దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిన ఆర్థిక నేరగాళ్లను శిక్షించకపోతే మొత్తం సమాజం నష్టపోతుంది. హత్యలు ఆవేశ వేడిలో జరగవచ్చు. కానీ, ఆర్థిక నేరాలు మాత్రం నింపాద్కెన లెక్కలు, ఉద్దేశ పూర్వకమైన ప్రణాళిక, సమాజ ప్రయోజనాలను గాలికొదిలి వ్యక్తిగత లాభాలను దృష్టిలో ఉంచుకునే చేస్తారు." అంటూ సుప్రీం కోర్టు ధర్మాసనంలోని జస్టిస్ సదాశివం, జస్టిస్ ఎంవై ఇక్బాల్ ఉదహరించిన విషయాన్ని నాగార్జున వెల్లడిరచారు.

రాజకీయ కుట్రతోనే చంద్రబాబుపై కేసులు

చంద్రబాబు నాయుడు మీద ఇన్నర్‌రింగ్ రోడ్డు, ఇసుక, మద్యం కుంభకోణాలు అంటూ జగన్ రెడ్డి ప్రభుత్వం నమోదు చేసిన కేసుల్లో ఎలాంటి వాస్తవాలు లేవని.. కేవలం రాజకీయ కుట్రలతో నమోదు చేసినవేనని న్యాయస్థానాలు సైతం స్పష్టం చేస్తున్నాయని నాగార్జున తెలిపారు. ఇన్నర్ రింగ్ రోడ్డు డిజైన్ మార్పుల వల్ల నష్టపోయామని ఎవరూ ఫిర్యాదే చేయలేదన్నారు. లిక్కర్ కేసులో నియమ నిబంధనలకు విరుద్ధంగా ముఖ్యమంత్రి, మంత్రి డిస్టలరీలకు అనుమతి మంజూరు చేశారన్నందుకు ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. పేదల కోసం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానం వల్ల అధికార పార్టీ నాయకులు కొందరు వ్యక్తులు, ఎమ్మెల్యేలకు లాభం చేకూరింది అనేందుకు ఎలాంటి ఆధారాలు లేవని.. ఇదే విషయమై కోర్టులు చెబుతున్నా వైసీపీ నేతలు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు.